

విష్ణు సూక్తమ్

(ఋగ్వేదం)

- భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు

అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

విష్ణు సూక్తమ్

01. ఓం విష్ణోర్నుకం వీర్యాణి ప్రవోచం యః పార్థివాని విమమే రజాగ్ంసి యో అస్కభాయదుత్తరగ్ం సదస్థం విచక్రమాణ స్త్రేధోరుగాయో విష్ణోరరాటమసి విష్ణోః పృష్టమసి విష్ణోఃశ్నప్రేస్థో విష్ణోస్స్యూరసి విష్ణోర్ధ్రువమసి వైష్ణవమసి విష్ణవే త్వా॥

ఎవరు భూమిని, దాన్లోని సమస్తాన్నీ సృజించారో, గగన తలాన ఉన్న దేవలోకాన్ని భరించి ఉన్నారో, మూడడుగులతో ముల్లోకాలనూ కొలిచారో, మహాత్ములచే ఆరాధింప బడుతున్నారో ఆ మహావిష్ణువు మహిమోపేత కార్యాలను కొనియాడతాము. యాగమండప ముఖద్వారమా! నువ్వు విష్ణువు పాలభాగంగా ఉంటున్నావు. పృష్టభాగంగా ఉంటున్నావు. గుమ్మములారా! మీరు ఆయన రెండు కాళ్ళుగా ఉంటున్నారు. తాడా! నువ్వు ఆయన నాడులుగా ఉంటున్నావు. ముడులా! మీరు విష్ణువు ముడులులాగున్నారు. యాగంటపమా! నువ్వు విష్ణుమయంగానే ఉంటున్నావు. విష్ణువు కృపను పొందటానికి నీకు నమస్కరిస్తున్నాను.

02. తదస్య ప్రియమభాపాథో అశ్యామ్। నరో యత్ర దేవ యవో మదంతి। ఉరుక్రమస్య స హి బంధురిత్థా। విష్ణోః పదే పరమే మధ్వ ఉథ్సః ॥

ఎక్కడ దేవతలు సంతోషిస్తారో, ఎక్కడకు పోవడానికి మానవులు ఆకాంక్షిస్తారో, ఏది విష్ణువు మనస్సుకు నచ్చిన స్థావరమో, ఎక్కడ అమృత మధువు పెంపొందుతున్నదో ఆ విష్ణువు ఉన్నతమైన పాదపద్మాన్ని నేను పొందుదును గాక!

03. ప్రతద్విష్ణుస్స్తవతే వీర్యాయ । మృగో న భీమః కుచరో గిరిష్ఠాః । యస్యోరుషు త్రిషు విక్రమణేషు । అధిక్షియంతి భువనాని విశ్వా । పరో మాత్రయా తనువా వృధాన । న తే మహిత్వమన్వశ్నువంతి ॥

పర్వతం పై సంచరించే పెద్ద ఏనుగులా సర్వస్వతంత్రుడూ, మూడు పెద్ద అడుగులలో సమస్త లోకాలను లోబరుచు కొన్నవాడూ అయిన ఆ విష్ణువును ఆయన మహిమకోసం స్తుతిస్తాము. భగవంతుడా! నీ దివ్యదేహం కొలతలకు అందనిదిగా, నీ మహిమ గ్రహింప జాలనిదిగా ఉన్నవి.

04. ఉభే తే విద్మ రజసీ పృథివ్యా విష్ణో దేవత్వమ్ । పరమస్య విత్సే । విచక్రమే పృథివీమేష ఏతామ్ । క్షేత్రాయ విష్ణుర్మనుషే దశస్యన్ ॥

సుగంధం వెదజల్లే నీ భూమండలమూ, దేవలోకమూ, రెంటిని మాత్రమే మేం ఎరుగుదుము. ప్రకాశమానుడవైన ఓ విష్ణుదేవా! కేవలం నువ్వు మాత్రమే ఉన్నత లోకాన్ని ఎరుగుదువు. ఈ భూమిలో నువ్వు నడయాడి, దాన్ని నివాసస్థానంగా చేసుకోవడానికి మానవులకు ఒసగినావు.

05. ధ్రువాసో అస్య కీరయో జనాసః । ఊరూక్షితిగ్ం సుజని మాచకార । త్రిర్దేవః పృథివీమేష ఏతామ్ । విచక్రమే శతర్చసం మహిత్వా । ప్రవిష్ణురస్తు తవసస్తవీయాన్ । త్వేషగ్గ్హ్యస్య స్థవిరస్య నామ ॥

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

వినమ్రులై మానవులు ఆయనలో సురక్షిత నివాస స్థలాన్ని వెదుకుతున్నారు. ఆయన ఈ భూమిని వారి నిమిత్తం సువిశాల ఆవాసస్థలంగా రూపొందించాడు. సమస్త వర్చస్సులతో కూడిన ఈ భూమిని విష్ణువు తన మహత్తుతో మూడు సార్లు కొలిచాడు. మహావిష్ణూ! నీ మహోన్నత ఘనత కారణంగా నువ్వు విష్ణువు అనే నామధేయం పొందుతున్నావు. ఇంకా ఇది నీ మహిమకు తగినదిగా ఒప్పారుతున్నది.

06. అతో దేవా అవంతు నో యతో విష్ణు-ర్విచక్రమే । పృథివ్యా స్సప్తధామభిః । ఇదం విష్ణు-ర్విచక్రమే త్రేధా నిదధే పదమ్ । సమూఢమస్య పాగ్ం సురే ॥

ఏ భూమి ఏడు ధామాలలోను విష్ణువు సంచరించాడో ఆ భూమి పాపాలనుండి దేవతలు మమ్ములను రక్షించుగాక! విష్ణువు సంచరించినప్పుడు తన పాదాలను మూడుసార్లు మోపాడు. ఆయన పాదధూళిచే భూమి కప్పబడింది.

07. త్రీణి పదా విచక్రమే విష్ణుర్గోపా అదాభ్యః । తతో ధర్మాణి ధారయన్ । విష్ణోః కర్మాణి పశ్యత యతో వ్రతాని పస్పశే । ఇంద్రస్య్యయుజ్యస్సఖా ॥

సమస్తాన్ని పరిరక్షించేవాడుగా, ఏ ఒక్కరూ మోసపుచ్చలేని వాడుగా విష్ణువు సుప్రసిద్ధుడు. ఆయన తన మూడు అడుగులతో లోకాన్ని కొలిచి ఇక్కడ ధర్మాలను సంస్థాపించాడు. ఇంద్రునికి పరమ ఆప్తుడైన విష్ణువు చర్యలను తిలకించండి. వాటి ద్వారా ఆయన జీవిత నియమాలను అభివ్యక్తం చేశాడు.

08. తద్విష్ణో పరమం పదగ్ం సదా పశ్యంతి సూరయః । దివీవ చక్షురాతతమ్ । తద్విప్రాసో విపన్యవో జాగృవాగం సస్సమింధతే । విష్ణోర్యత్పరమం పదమ్ ॥

విస్తృతమైన ఆకాశంవంటి కన్నులుగల ఋషులు ఉన్నతమైన విష్ణువు నివాస స్థానాన్ని ఎల్లవేళలా చూస్తూనే ఉంటారు. కవిత్వాన్ని అభిలషించేవారూ, మునులూ, జాగృతం చెందినవారూ అయిన వీరే ఉన్నతమైన విష్ణువు ఆవాసస్థలాన్ని ప్రకాశింప చేస్తున్నారు.

09. పర్యాప్త్యా అనంతరాయాయ సర్వస్తోమోతి రాత్ర
ఉత్తమ- మహర్భవతి సర్వస్యాప్త్యై సర్వస్య జిత్యై సర్వమేవ
తేనా ప్నోతి సర్వం జయతి ॥

॥ ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

తరగిపోని అపార సంపద పొందడానికీ, తరగని కీర్తి పొందడానికీ, అతిరాత్రమని పేర్కొబడే యాగమే అతి శ్రేష్ఠ యాగం. ఆ యాగం ద్వారా సమస్తమూ సిద్ధిస్తుంది. సకల విజయాలూ ప్రాప్తిస్తాయి. సర్వమూ పొందబడుతుంది. సర్వమూ పోషింప బడుతుంది.

॥ ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

– – ఇతి శ్రీ విష్ణు సూక్తమ్ సంపూర్ణమ్ – –


(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియచేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)